గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No M 2185

సంపుటము ౧ } ప్రథమ సంవత్సర భాద్రపద బ॥ ౧౪ శనివారము. (౨౪ సెప్టెంబరు ౧౯౨౬) { సంచిక ౩౯

వింతలు: వినోదములు

పులిగిళ్ల అంజయ్య గుప్త గారు

[illegible]

* అనువంశిక సిద్ధాంతము.

(Law of Heridity)

(వ్యాసం[illegible])

గోలకొండ 1927 సంవత్సరం సెప్టెంబరు 17 వ పత్రికలో శ్రీయుత కే రామకృష్ణారావు బి ఏ బి టి గారు ఈ విషయమున గల పాశ్చాత్య శోధకుల అభిప్రాయము, సత్యేతరము కాజాలదని తోచుచున్నది కాని ఆ శోధనా ఫలితములు ఎవరో, ఏకాలమునవో, ఎప్పుటనో ప్రమాణింపబడినది ఆధారముగా గొని మహాఋషులు సర్వజనాదరణీయము బోధింప వీలుకాదు కాన హిందూ విజ్ఞాన సాహిత్యములో నుండి కొన్ని విషయములు తెలుపదలచితి

హిరణ్యకశిపునకు ప్రహ్లాదుడు జనించుటయు, అనాథుడైన గొల్లవానికి శ్రీ కృష్ణమూర్తి పుట్టుటయు, అసురుడైన జరాసంధునికి పరమ భక్తాగ్రేసరుడైన భగదత్తుడు పుట్టుటయు, యీ నాటి ఆధారముల బట్టి తల్లిదండ్రుల గుణములు గాని, ఆహారాది చేష్టలు గాని సంతతికి చెందవని తెలియుచున్నది

ఒక సుగుణ సంపత్తిగల దంపతులకు యమళ గర్భమునందు యిరువురు శిశువులు జనించిన వారి గుణగణములు, ఆహారాది చేష్టలు ఒక్కటేయగ నుండునా? అని అడిగిన పాండురాజు ద్వితీయ భార్యయగు మాద్రియందు నకుల సహదేవులనుకవలలు, లక్షణములయందును, సుగుణ సంపత్తియందును, శౌర్యవిక్రమ పరాక్రమమునందున, సమానులుగ నుండిరి. [illegible] విధములుగా నుండునని గ్రహింపవలెను. ఇద్దరియొక్క నాభినాళము ఒక్కటేయై సుచియుండే [illegible] దవది—ఇద్దరికి ఒక్కటిగా మారి శరీరములయందు నాభినాళముండుట ఇరవులో [illegible] ప్రకారము కలిగిన శిశువుల కే బాధ కలిగినను యిద్దరికి ఒక్కటే వేదన గలుగుచుండును స్వాభావిక మరణము కూడ ఒక్కసమయమందు కలుగును రెండవ ప్రకారము కలిగిన శిశువులు స్వరూప ప్రకృతులయందు అవిభేదముగానున్నను ఒకరికి కలుగు అంతర్గత భేదములు మరొక్కరికి వెంటనే కలుగుటలేదని యిటీవల కనుగొనబడినది

కుంటి, గ్రుడ్డి, కురూపి, మొదలగు వికృతాకారములకు కారణము

1 రైకలు (వేవిళ్ళు) కలుగు కాలమున స్త్రీ యిష్టపడిన దానినివ్వకుండుట

2 మాతాపితౄలయొక్క నాస్తిక్యగుణములు

3 పూర్వజన్మార్జిత పాప విశేషములు

(సుశ్రుత, శారీరము అ ౨ శ్లో ౫౧)

మరికొందరాచార్యులు —గర్భాదాన కాలమందు— అనగా కండ్లు మూసుకొనుటచే అంధుడును, నిద్రించిన చెవిటిగను, మౌనముగనుండిన మూగయును కలుగునని

ఉదాహరణము—ధృతరాష్ట్రుడు, పాండురాజు

4 ప్రసవ వేదన కలుగకుండునప్పుడు ముక్కిన ఎడల చెవిటి, మూగ, వికృత శరీరము గల శిశువు జనించును.

సుశ్రు [illegible]

ఏకారణము [illegible] అనుమానములందు [illegible] వేదన కల్గిన శిశువునకు [illegible] వేద్దన కల్గును

సు॥ శా॥ అ ౨—౫౧

ఈ పై కారణములచే వాతాది దోషములు ప్రకోపించి వికృతాకార శిశువులుద్భవింప చేయునని ప్రాచీనాచార్యుల అభిప్రాయము

హిరణ్యాక్షుడను ఋషి మహర్షిని చూచి కొడుకుట్టునిదు—,,పితృమాతృ భవాన్[illegible] నా స్త్రీ వృత్రకారణం'' (చరక సంహిత అ ౫ ఆ) దీనిపై భద్రకాప్యుడను ఋషి ,, .. సహ్యంచో [illegible]

గ్రుడ్డివానివలన గ్రుడ్డివాడు జనించుట లేదుకదా? అని ప్రశ్నించెను అయినను మన అనుభవములో క్షయ, కుష్ట, ఉన్మాద, మేహాది మహావ్యాధులు వంశపారంపర్యముగా జనించుచుండుట చూచుచున్నారము

ఒకమంచి షోడశ కర్మాధికారముగల గృహస్థునకు పరమభంగి[illegible] పుట్టుటయు, పరమలుబ్ధునకు మంచి కర్మనిష్ఠుడు పుట్టుటయు చూచుచున్నాము. దీనికి సమాధానము సు॥ శా॥ అ ౨—౫౧లో—,,జీవునికి ఆత్మసంబంధమైన గుణములన్నియు స్వాభావముగనే సిద్ధించుచున్నవి మహావ్యాధులన్నియు ఆత్మసంబంధమైనవి ప్రతియొక్క జీవుడును దాని కనుగుణమైన వంశమందే జనించును''

శ్రీ శారదామణీ దేవి

వఝ్ఝల కాళిదాస కవిగారు

(ఆంధ్ర గీర్వాణ సాహిత్య సమ్మేళనము.)

౧

ఐహికాముష్మిక సుఖంబు లందుటకై సన్న్యసనము బోధించినవాడు శ్రీరామకృష్ణ పరమహంస యని యెఱుగుదుము. అకలుషమై యనుపమము గు జీవనము జేసి, యనంతమై, యఖిల దిగంత వ్యాపిత కీర్తిని సంపాదింప గల్గిన యా మహానుభావుడు, తాను శాశ్వత స్వర్గ లోకమున వెలుగొందు చుండియు, నదే సమయమున నీ భూలోకమున దన వినిర్మల యశః కాముని కాంతి స్థాపనార్థమై నెల కొల్పెను. అట్టి దిగంతరంగత యశోవిలాసునకు వాంఛిత సతీరత్నము శారదామణీ దేవి.

శారదామణీ దేవికి బాల్యంబుననే వివాహము జరిగినది. అప్పటికి రామకృష్ణునకు నిండు యవ్వనము దుండెను. పెండ్లియైన తరువాత సుమారేడెనమిది సంవత్సరముల వరకు శారదకు భర్త ముఖదర్శన మగుట కవకాశ మిసుమంతయును జిక్కుటలేదు.

రామకృష్ణుడు తన వివాహ పూర్వమున దెండ్లియాడిన దన విమ్ముకు భంగము వాటిల్లునేమో యని జంకు చుండెనుగాని గురూపదేశంబున నట్టి యభిప్రాయ తిమిర మాతని గభీర హృత్ప్రపంచ మావరించుట మానెను. మరియొక నూతనజ్యోతి ప్రవేశించెను. వివాహానంతరమున భార్యాదర్శ నాభిలాష మాతని నెప్పుడును వేధించుట లేదు. కాని యాతని యంతరాత్మ తన కష్ట సుఖము లన్నియు బాల్యాన నొక వ్యక్తి యున్నదనియు దానూడ నామె సుఖ దుఃఖముల బంచుకొన వలయుననియు ననుకొను చుండెను. నిశ్చయించుకొనెను.

శారదామణికి బదునారవ సంవత్సరము వచ్చినది. మగని యొద్దకే నామె నంపవలయు వచ్చినదని యామె జనకుడెంతయు దత్తర పాటులో నుండెను. కాని రామకృష్ణునియొద్ద నుండి యే సంగతియు దెలియుటలేదు. కావున జనకుడే యామెను భర్త కడ కంపవలసి వచ్చినది. రామకృష్ణుడు తానెట్లు చరియించవలయునో యెఱుగ లేకుండెను. అతడామె నొక్కొకపరి రెండు మూడు దినముల వరకు జూడకుండుట కూడ కలిగించెడిది. శారదయు నతడింటికి తెంచిన యంతనే సభక్తి బరిచర్య లొనర్చుచుండెడిది.

౨

కొన్ని దినములట్లు గడచిపోయినవి. మరల శారదను బుట్టినింటికి దీసికొని పోయిరి. ఇత్తరి మాత్రము రామకృష్ణు డూరకుండలేదు. అతని శోకచింత యామెకై మదిలో నంకురించెను. భార్యను బంపివేయుట నెన్న బాల్యమాసెను. ఆమె యెప్పుడేతెంచునో యాతడెదురు చూచుచుండెను. దారిలో నిజముగా పోలునేమో యని సంశయించుచుండెను. తా నిదివర కామెను దనసహచరిగా నెఱిగి యానంద మనుభవించ నైతిగదా యని చింతిల్లెను. కాని యింతటి నుండి సరియగు జాగ్రత దీసికొని తద్విధ సుఖలేశాపేక్షకై తన జీవితమైన భారమోయ నిశ్చయించుకొనెను. అట్లు చేయుట మనువద ప్రతి యనుజ్ఞనకు నన్నుల్లంఘనీయమునకు నొక నియమమని యాతని ముఖ్యోద్దేశము. అందువ జీవాత్మకు స్నేహము కల్గునని యాతడెంచెను.

* * * *

శారదామణి దేహమున గొంచె మస్వస్థతగా నున్నను బుట్టింటివారామెను దీసికొని వెడలుటకు నిశ్చయించిరి. పాపము! దారిలో బ్రయాణపు బడలిక వలన జ్వరంబామె కధికమయ్యెను. ఆమె సుఖ ప్రదేశమునకై వేచియుండు చూచుచున్న మన రామకృష్ణునకిది కొంతవరకు కలత కల్గించెను.

వెంటనే యాతడామె నొక వైద్యశాలకు గొంపోయెను. ఈ లోకములో దనకు దోడునీడయై యుండవలసిన యామె కేతెంచిన యస్వస్థతకై యాతడు విచారించెను. కొలది దినములలోననే యామె దేహము పూర్ణారోగ్యము బొందెను. ఆమెకు బలము చేకురుటకై పరిశుభ్రమగు గాలి ముఖ్యావశ్యకము. కావున వారారోగ్య ప్రదేశముల దిరుగుచు గాలము బుచ్చిరి. ఎప్పుడైన శారద పనిజేయుచు శ్రమ జెందుచుండిన యెడల నాతడు „మన శిష్య రత్నముండిన నీకీ కష్ట ముండకుండెడిది కాదా” యను చుండెడి వాడట! శారద యెల్లప్పుడును భర్తకు ధైర్యము చెప్పుచు, తాను సుంతయు గష్టము నొందుటలేదనియు నతని సన్నిధిని గష్ట ముండదనియు జెప్పుచు నుండెడిదట.

ఒకనాడు రామకృష్ణుడు పనిమీద వీధిలోనికి బోయి వచ్చెను. శారద యాతనిని స్నానార్థము లెమ్మనుటయు నాతడు పోయి పీఠంబునకూర్చుటకు సిద్ధముగ నుండ శారద తాబోయి భర్తకు స్నానంబు జేయింప మొదలిడియెను. అప్పుడామె చిరునవ్వు నవ్వుచు „మీరు నన్నిపుడే భావముతో జూచుచున్నారు” యని ప్రశ్నించెను. ఆతడొక నిమిషమూరకుండి యిట్లామెకు జవాబొసగెను.

„నీవు నా పాలిటి ప్రణయ దేవతా మూర్తివి. ఈ యనంత సంసార సాగర గభీర భావము వరయబోవుచున్న నన్ను తీరమునకు జేర్చ నానంద కల్లోలములలో దేల్చి వైచు నమృతరసమాధురీ మూర్తివి. కేవల ప్రేమ సంజనిత భావంబున నీవు నాలో నైక్యమై నన్ను నీలో నైక్యము జేసుకొను దివ్య స్వరూపిణివి. ఈ యగమ్య మహాలోక శోభనీ గర్భ విశ్వే దవము జేయ మోహించుచున్న నన్ను సరియగు దారిలో బెట్టుట కేతెంచిన పరంజ్యోతివి. నా సహచరివి. ప్రస్తుతము మదీయ దేహమున గల్గు మలిన భావములన్నియు నశించుచున్నవి. [illegible] నీవలనే పరము పొందుదు. నా కోరిక పరిపూర్ణము కజేయుచున్న యమృత సౌందర్య దేవతవు” దీని నంతయు నాలించి శారదామణీ దేవి నిశ్చేష్టరాలయ్యెను. ఆమె మరేమియు బల్కుట లేదు. నాటినుండియు వారు పరబ్రహ్మ స్వరూపులవలె, పెంపొందుచు, నిత్యానందముల, నిత్య సుఖముల ననుభవించు చుండిరి. అది మొదలు వారి మన స్సేకకాలమున సకల కార్యములందు నొకే భావము నూనుచుండెడిది, వారిలో వారి కెప్పుడును భిన్నాభిప్రాయము గల్గుటలేదు. అట్లుండుటకు వారికిగాక యితరులకు జెల్లునే

ఇట్టిదే మరియొక చిన్నగాధ కలదు. శారదామణి వివాహవేళ నామె దగ్గర బంధువొకరు ఆమె నేకాంత స్థలమునకు దీసికొనిపోయి, యామె పాదపద్మ రజోలేశమును శిరస్సున ధరించి, పుష్పములచే నామెను బూజించెనట. పాపమా బాలిక సిగ్గుతో జంకుతో వణకు జొచ్చెనట.

౩

రామకృష్ణ శారదామణులు తమ కాలమును హాయిగా గడపిరి. శారద రామకృష్ణునకు శిష్యురాలయ్యెను. రామకృష్ణుని కవసాన కాలమాసన్నమయ్యెను. అపుడు శారదామణీ దేవినతడు బిలువనంపి యిట్లుపదేశించెను, „నా దనంతరంబున నీవు నీలో వైరాగ్యము గల్పించు కొనవలసినది లేదు. ఆభరణముల దీసివేయ నక్కరలేదు. అంచున్న బట్టల ధరింపనగును. నీ యిప్పటి నియమముల మానవలదు. నీకు నచ్చినయంత తోచుపనిని జేయుము. పరోపకారమునకై శరీరమునైన త్యజింప బూనుకొనుము. సంఘమర్యాద గాపాడుము. ఇంతకును పరమాత్మ కలడని నమ్ముకొనుము.” ఇట్లు బోధించి యాతడు పరమపద మధిష్ఠించెను.

శ్రీశారదామణీదేవి భర్త యభిప్రాయములకు వ్యతిరేకముగ నెప్పుడును జరియించలేదు. తనను మతినిజా జేయుపని యనింద్యము కాదని యామెకు పూర్ణ విశ్వాసము కలదు. అటుపైకొన్ని సంవత్సరములలో నామె గురుడు మనోహరుడును సంరక్షకుడు నగు పరమహంస సాయుజ్యము నొందెను.

ఈ లలనా లలామ చరిత్రము హైందవ సోదరీ రత్నముల కొరకు ప్రాయముగు] నగుట నిస్సంశయము.

కలరా (గత్తర)

డాక్టరు రామకృష్ణారెడ్డిగారు

(కిందటి సంచిక తరువాయి)

మానవసేవ చేయువలయునన్న రోగముల సంరక్షణ తెలిసికొనవలయును అందుచే నిందు వారి సంరక్షణయు, స్వయంసంరక్షణ పద్ధతులను వివరించెదను

ఒకరికి కలరా అంటగానే వారిని సాధ్యమైనంత త్వరలో (Isalation Hospital) ప్రత్యేక అంటువ్యాధుల వైద్యశాలకు చికిత్సకై చేర్చవలయును ఆరోగ్య శాఖాధిపతికి సమాచారము పంపవలయును పైన తెలిపినట్టి వైద్యశాల సమీపమున లేకున్ననో, మరే కారణము చేతనైన వైద్యశాలకు వెళ్ళనిష్టము లేనిచో దిగువ వివరించిన ప్రకారము తమ గృహమునందే నొకగదిని సిద్ధపరచవలయును

ఈ గది తక్కినభాగము, నంటకయున్నచో యుచితము. లేకున్నచో నొక మూలయందైనను యుండవలెను, ఇది విశాలముగాను పెద్ద ద్వారములును, కిటికీలును గలిగి యుండవలయును వీలైన వాటికి తెరలువైచినచో ఈగల, దోమలనుండి, మరియు దుమ్మునుండి విముక్తుల మగుదుము ఇట్టి గదియందు పరిశుభ్రమైన గాలియు సూర్యరశ్మి ప్రవేశించుటచే రోగికి ఔషధములతోడు ప్రకృతి సహాయముచేత త్వరలో ఆరోగ్యము గలుగును ఇట్టిగదిలో రోగికి గావలసిన వస్తువులు తప్ప నేమియు నుంచరాదు

గదిని మిక్కిలి శుభ్రముగా నుంచుటకు పలుమారు సున్నపు నీళ్లతో గాని, కార్బాలికులోషన్‌తో గాని నేలను కడుగవలెను ఇట్టిగదియందు ఒకరు, లేక రోగిని చూచువారు తప్ప మరెవరును ఉండరాదు. వీరు ఆగదినుండి వెలుపలికి వచ్చినపుడు వేరే వస్త్రముల ధరించుకొనవలెను రోగియొక్క గదియందు నెవరును పెట్టినవస్తువును గాని భుజింపరాదు తుదకు నోటిలోనికి వ్రేలుకూడ ఉపయోగించరాదు

రోగియొక్క మలమూత్రములు నొక యినుపతొట్టియందు పట్టి దానిలో కొద్దిగ కిల్లీచున్నము వేసి అరఘంటకాలము నాననిచ్చి నొక గుంటలో పూడ్చివేయవలెను అట్లుచేయనియెడల నింటియందు చూపి సవిధముగా కలరా వ్యాపించును రోగియొక్క జీర్ణ వస్త్రములను పడకబట్టలను, చొక్కాలు మొదలగునవి అరఘంటకాలము నీళ్ళలో నుడకబెట్టవలెను

రోగికి సకాలమున, ఆహారము, ఔషధము యివ్వవలెను పడకనుండి లేవనివ్వరాదు వ్యాధిగ్రస్తునికై ప్రత్యేకముగ పాత్రలు వాడుకొనునప్పుడెల్లను నుడకబెట్టవలెను ఈ పాత్రలు మరెవరు నుపయోగించరాదు.

సలహాలు...రోగుల సంరక్షణ చేయువారికిని ఇతర జనులకు ఎల్లప్పుడు సాధ్యమైనంత వరకు రోగిని ఆవశ్యకముగా తాకరాదు. తాకినప్పుడెల్లను [illegible] చేతులను శుభ్రపరచెదను, సబ్బుచేతను [illegible] లేదా ముఖ్యముగా కార్బాలికు [illegible] ద్రవములో [illegible] రోగ క్రిము లన్నియు మరణించును తరువాత చేతి పనికి గాని, వాడుకొనిన వానికలుగ కేరదు ఇట్లు తెలియ జేయుట హాస్యాస్పదముగా దలంపక నొక ప్రధమ కార్యముగా గణించి ఆచరింపుడు ముఖ్యముగా భుజించుటకు మునుపు తప్పక ఆచరింపుడు

కలరా ప్రబలియున్న సమయమున నీక్రింది పద్ధతులను అనుసరించిన మేలు కలుగును

౧ త్రాగుటకు కాచియినీరు వాడుకొన వలెను కొన్ని గ్రామములయందు నవిలేవు కనుక కాచిన నీరు తప్ప వేరేనీరు వాడరాదు,

౨ అనుమానము గల బావులనీరు గాని, చెరువుల నీరుగాని, తుదకు పాత్రలు కడుగుటకు కూడ నుపయోగించరాదు

౩ ప్రతి దినము, ఉదయము, సాయంత్రముల యందు నొక 1/4 సేరు కాచిన నీళ్లలో పది చుక్కల గంధక ద్రావకము (Dilute Sulphurıeacid) వేసి త్రాగిన కలరా క్రిములు జీర్ణకోశమునందు వృద్ధి చెందజాలవు

౪ సోడ, లెమనేడు మొదలగునవి సిద్ధపరచిన తరువాత మూడు దినములకు లోపుగా త్రాగరాదు తదుపరి కూడ గంధక ద్రావకము కలిపి పుచ్చుకొనిన మేలు

౫ ఆకుకూరలు తినరాదు తినినప్పుడును బాగుగా పాకము చేయవలెను

౬ అప్పుడే బాగుగ నుడికిన అన్నము తినవలెను రాత్రి అన్నము ఉదయమున భుజింపరాదు అట్లు చేయుట వలన అజీర్ణము, భేదులు మొదలగునవి కలుగుటచే కొక కలరాక్రిమి దాని యందు ప్రవేశించుటకు సమయము చిక్కవచ్చును.

౭ పచ్చికాయలు గాని, ఎక్కువ పక్కిన పండ్లుగాని తినరాదు అంగడినుండి తెచ్చిన పండ్లన్నియు ౧౫ నిమిషముల [illegible] వేడినీళ్లతో కడుగవలయును

౮ అంగళ్లలో యనేక ఈగలు వాలిన తిను పదార్థములు అమ్మబడుటచే వాటిని కొనరాదు

౯ సారాయి వాడరాదు, వాడువారు సాధ్యమైనంత వరకు తగ్గించవలసినది

౧౦ దేహము యలసట జెందకుండునట్లు కాపాడవలయును

౧౧ జనులు తమ ఉద్యోగమునకు పరిగెడు పని బోక నెమ్మది భుజించి పోవలయును అజీర్ణము అధిక విరేచనము మొదలగునవి సవరించు కొనవలయును.

౧౨. సంబంధించిన [illegible] ప్రతి వస్తువుపై [illegible] [illegible]

౧౩. [illegible]

రెడ్డి మహాశయులకు విజ్ఞప్తి

స్వకుల శ్రేయోభిలాషులారా

భరత ఖండమున ప్రతి జాతి నివాసదేశ నామములతోడనే వ్యవహరింప బడుట యెల్లర కువిదితము. అటులనే మన రెడ్డి జాతి నివాసదేశ నామములతో వ్యవహరింప బడినను మొత్తముమన రెడ్డి జాతియంతయు నొకటియే యనుటకు సందియము లేదు రెడ్డి జాతిలో నాచార కర్మలయందు సమాన స్థితిగల పాకనాడు, మోటాడు, అను నిరుతెగల రెడ్డి వారికి భోజనము లుండియు సంబంధము లేకుండుట కడు శోచనీయము ఈ లోపమును దీర్చ మాతండ్రి గారగు రాజా వుమాపతి రావు మహా బలవంత బహాదురు సంస్థాన్ దోమకొండగారు కొంత కృషిసలిపిరి అందుకు గద్వాల వనపర్తి రాజాగారు ఆత్మకూరు, పాపన్నపేట, నగరం, దాదాపురం, దుబ్బాక, రాజా వరాణీగారామలిదియు, చించేరు, మానాజీపేట, కమ్మరికుంట్ల, కాటేకొండ, తిసుళ్ళ, రావలకోలు మామిడిమడ, గద్దంపల్లి, బల్లార్దపట్టెపాడు, వెల్కొండ పరిగి, కందూరు, తూటిక్షిద్రి పదిర, కోసలాబాద, శ్రీపురం, వెంగొండ మొదలగు జమీందారులు వ దేశముఖులు మరియు, మోటాటి పాకనాటి పటేండ్లు కాపులు పై బాంధవ్యము సేయుట యుక్తమని సమ్మతించి మా తండ్రిగారు ప్రకటించిన "మోటాటి, పాకనాటి వారి పరస్పర బాంధవ్యము నంగీకరించిన వారల చేవ్రాలు" అను పత్రిక యందు చేవ్రాలు చేసియుండిరి మాతండ్రిగారు దివి కేగిన పిమ్మట కారణాంతరములచే నేవా కార్యము ప్రయత్నింప నైతిని, పై సదహరించిన కార్యము దేశకాల శాస్త్రానువిహిత మగుటచే రెడ్డి మహాజను లందరు సమ్మోదింతురని నమ్మి ముఖ్యము నా పనిని బూనుకొని యున్నాడను. కావున యీ విషయములో దను సదభిప్రాయముల వెలుపుటయేగాక తమ బంధు మిత్రాదుల యభిప్రాయము మొసగునటుల గావింప గోరుచున్నాను గావింప గోరుచున్నాను

ఇట్లు

రాజా రాజేశ్వర వర్మ బహాద్దూరు

సంస్థాన్ దోమకొండ

ఉప్పల

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

పెక్కు దినములనుండి వర్షములు లేనందున మక్కజొన్నలు అచ్చుగా పండినవి లేతబడిన వరి [illegible] లేనందున ఎండిపోవునను [illegible] వర్షము [illegible] [illegible]

వివిధ విషయములు

భారత శాసన సభ

భారత శాసన సభయందు [illegible] తన్నాటి తెప్పు ఫలితముగ మత దూషణ నేరమునుబట్టి ఆమోదింప బడినది

"భారత మాత" గూర్చి కలకత్తా న్యాయమూర్తి అభిప్రాయము

సర్ బాబు ఘోషుగారు లైసియం (Lyceum) నందు సభ్యసించుచు నిట్లు నుడివిరి —

భారత దేశము మిస్ మేయో వర్ణించినట్లు దేహబలమునందు క్షీణించి యుండలేదు. ఆమె తన గ్రంథమునకు విషయ సంగ్రహణము చేయుటకు అనుకూలముగ వ్యాధులు వ్యాపించి యున్న ప్రదేశములనే [illegible]. కాని హిందూస్థానము విశాల ప్రదేశము. ఏచటనో కొన్ని లోపములు గాంచి హిందూ దేశమంతటికిని అన్వయింప చేయుట తగదు. ఈ గ్రంథము భారత దేశమునకును, భారతీయులకును, స్వాతంత్ర్య ప్రచారము నకును [illegible] యుద్దేశమునకై వ్రాయబడిన దని వారు నమ్మిరి.

సకలత్వాలా గారి పాసుపోర్టు రద్దుచేయుటకు కారణము

భారత శాసన సభయందు పూర్వము మెంబరులగు మిస్టర్ శ్రీ సకలత్వాలా గారు ఇటీవల హిందూ దేశమునకు వచ్చినప్పుడు వా రవలంబించిన పద్ధతియే కారణమనియు, అందుచే భారత ప్రభుత్వము చర్య గైకొనుటకు పూనుకొని పాసుపోర్టు రద్దు పరచె ననియు తెలిసినది

నీలు విగ్రహము తొలగింప వలయును

మద్రాసు కాంగ్రెసు కమిటీ సభ్యులు బహిరంగ సభ జరిపి నీలు విగ్రహమును తొలగించ వలయు ననియు, దానికి సత్యాగ్రహమే తగిన ప్రతీకారమనియు ప్రబోధించిరి. కార్పొరేషన్ అధ్యక్షుడు యీ విషయమై కార్పొరేషను వారు తీర్మానము నుపపాదించుటకు అనుజ్ఞ నివ్వలేదు

జపానునందు ఉప్పెన

ఉప్పెన వలన అమితమైన నష్టము కలిగినది. రెండు వేల గృహములు నాశన మయినవి. ఒక వేయి మంది[illegible] లేదు.

భారతీయులపై కుట్రలు

లాలా లజపత్ రాయిగారు అసెంబ్లీనందు ప్రశ్నించుచు తాము విదేశముల యందు భారతీయుల విషయమై యున్న [illegible] చూచితి మనియు కాన విదేశములందు భారతీయ ప్రాతినిధ్యము నెక్కువ చేయుట [illegible] మనియు నుడివిరి

స్వరాజ్యవాదుల మహాసభ

[illegible]

[illegible]

స్థానిక వృత్తాంతములు

కాలమాన నివేదిక

సెప్టెంబరు ౧౬ వ తేదీ అంతిమగు వారమున రాష్ట్రమంతటను వర్షము కురిసినది. వరంగల్లు, కరీంనగరు, దేవరకొండ, యాదగీర్, మహబూబునగర్ తాలూకాలయందు బాగా కురిసినది. సగటున [illegible] సెంట్లు.

[illegible] వర్షము కావలసి యున్నది. నల్లగొండ, గుల్బర్గా జిల్లాలలో కీటకముల వలన నష్టము కలిగినది. పరిస్థితి బాగుగ నున్నది. మాగి పైరులు సకాలమున విత్తబడినవి. ఈ వారమున కురిసిన వర్షము వానికి చాల తోడ్పడినది. పశువ్యాధి మహబూబు నగరు, ఆదిలాబాదు జిల్లాలలో అచటచట గలదు.

గోధుమలు, దొడ్డు బియ్యము, జొన్నలు రూపాయికి [illegible] విక్రయింపబడుచున్నవి. హైదరాబాదు నగరమున [illegible] జొన్నలు, రూపాయికి [illegible] చొప్పున నున్నవి.

లింగంపల్లి [illegible] వివారణ పనులలో ౧౧౧ మంది పనిచేయుచున్నారు. [illegible] ఉచిత సహాయము చేయబడినది.

విద్యాశాఖాధికారుల రాక

మంగళవారము సాయంత్రము బండిలో విద్యాశాఖ ఉపాధ్యక్షులగు మౌల్వీ సయ్యదు మహమ్మదు హుసేన్ సాహెబ్, బి. ఏ. (ఆక్సన్) నగర ఇన్స్పెక్టరులగు మౌల్వీ సయ్యదు అలీ అక్బరు సాహెబ్, బి. ఏ. (ఆక్సన్) సామ్రాజ్య విద్యా విషయిక సభయందు పాల్గొనియు, యూరోపు ఖండమునందలి వివిధ దేశముల మాధ్యమిక విద్యా పద్ధతులు తెలిసికొనియు, తిరిగి వచ్చిరి. నాంపల్లి స్టేషనునందు ఉపాధ్యాయులును, [illegible] స్వాగత మొసంగిరి. ఇద్దరును పుష్పమాలాలంకృతులు చేయబడిరి.

ఉస్మానియా ట్రెయినింగ్ కాలేజి గెజెటెడ్ ఉపాధ్యాయులు

మహారాజా బహాదురు ఆజ్ఞ ననుసరించి ఈ యుపాధ్యాయుల నియామకము ఒక్క సంవత్సరమునకు బదులు కాల నిర్ణయము లేకుండ నియమించునట్లు మార్పు గావింప బడినది.

మహారాజా బహాదురు పర్యటనము

ఇదివరలో నిర్ణయింప బడినట్లు మహారాజా సర్ కృష్ణప్రసాదు బహాదురు యమీనుస్సుల్తనత్ బహాదురు పరివారముతో సహా మోటారుబండి పైన బీదరుకు వెడలిరి. లింగంపల్లి సమీపమున సేటు ముకుంద దాసు ముంధా బాగారి తోటలో ౨౦ నిమిషములు నిలచి ఫలహారాదులు గైకొని వారితో మాటాడి పిమ్మట సంగారెడ్డికి పయనమయిరి.

బాలురకు భోజనము

సికింద్రాబాదునందు సేటు లక్ష్మీనారాయణ [illegible]

అదనపు పోలీసు

ఉస్మానాబాదు జిల్లాలోని కిల్లారి అను గ్రామమున అదనపు పోలీసు దళము నుంచుటకై ౧౩౩౭ ఫసలీ ఇస్ఫందారు నెల ౨౫ వ తేదీ (గస్తీ) [illegible] జరిమానా గావింప బడి యుండెను. జిల్లాల రక్షక శాఖ అభిప్రాయము ప్రకారము యీ ఆజ్ఞ అమలు చేయబడినది

ఆకస్మిక మరణము

మంగళవారము సా ౧౧ గంటల సమయమున [illegible] మరణించెను

ధనాపహరణము

టంకసాలయందు [illegible] రూపాయిలు దొంగిలింపబడినవి. విచారణ జరుగుచున్నది. గత సంవత్సర దొంగతనము గూర్చి విచారణ జరుగుచుండగా యిప్పుడు మరల దొంగతనము జరుగుట చిత్రముగ నున్నది

ప్లేగు వ్యాధి నివారణోపాయములు

సికింద్రాబాదునందు ప్లేగు అభివృద్ధి చెందుచున్నదనియు, కావున ప్రజలు నివారణోపాయముల నవలంబించవలయు ననియు, ముఖ్యముగ ప్లేగు టీకాలు తీయించుకొనవలయుననియు, ప్లేగు క్యాంపులు ఏర్పాటు చేయబడినవనియు, ప్లేగు కమీషనరు గారు ప్రకటించుచున్నారు

నిజాంగారి విరాళము

ఇటీవల పాలస్తైనునందు భూకంపము వలన సంభవించిన నష్టము నరిగిన వారి సహాయార్థము శ్రీ నిజాం ప్రభువుగారు ఒకవేయి పౌండ్లు [illegible] విరాళ మొసంగిరని [illegible] పత్రిక వ్రాయుచున్నది

జిల్లాలలో ప్లేగు

ఉస్మానాబాదు, పర్భని, బీదరు జిల్లాలలో ప్లేగువ్యాధి పొడచూపినట్లు తెలియుచున్నది.

దొంగతనము

సికింద్రాబాదునందు [illegible] సెప్టెంబరు ౭ వ తేదీ రాత్రి నాలుగువేల రూపాయల విలువగల సొమ్ములు దొంగిలింపబడినవి. ఈ గృహము న్యాయశాఖ [illegible] దొంగ ప్రవేశించి సొమ్ములు దొంగిలించెను. పోలీసు వారు పరిశోధించుచున్నారు

రెసిడెన్సీ మెజిస్ట్రేటు

కొత్వాలు సిటీ మెజిస్ట్రేటులగు మిస్టర్ [illegible] హెచ్ గార్డన్ హైదరాబాదు రెసిడెన్సీ మెజిస్ట్రేటుగ నియమింప బడిరి

ఉస్మానియా కాలేజి ఇంగ్లీషు ప్రొఫెసరు

ఉస్మానియా విశ్వ విద్యాలయ [illegible]

వ్యవసాయ శాఖ

[illegible]

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర భాద్రపద ౹౹ ౧౮

శనివారము

మనవిద్యా మహాసభ

సభాధ్యక్షుని యెన్నిక

రాబోవు విద్యామహాసభ, మన రాష్ట్రములో ఇదివరకు జరిగిన విద్యామహాసభ (ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు) లలో ఎనిమిదవది. ఇదివరకు జరిగిన సభలన్నిటికిని మన ప్రభుత్వములోని గొప్ప అధికారులు అధ్యక్షులుగా నుండుచు వచ్చియున్నారు. మొట్టమొదటి మహాసభకు నవాబ్ హైదర్‌నవాజ్ జంగ్ బహాదురు గారు (అప్పుడువారు తాలీమాత్ శాఖకు కార్యదర్శిగా నుండిరి) అధ్యక్షులైరి. రెండవ సభకు మౌల్వీ హబీబొర్రహిమాన్ సాహేబు, మూడవ సభకు మెహిదీహసన్ బిల్‌గ్రామి గారును, మఱియొక సమావేశమునకు మహమ్మదు నవాజ్‌జంగ్ బహాదురును అధ్యక్షులయిరి. గత వత్సరమున జరిగిన ఏడవ మహాసభకును మన ఉన్నత న్యాయస్థానము యొక్క ముఖ్య న్యాయాధిపతిగారు అధ్యక్షత వహించి యుండిరి. మధ్య సంవత్సరము లందును ఇట్లే జరిగి యుండెను.

ఈ సంవత్సరము ౧౯, ౨౦ ఆజూరు తారీఖులలో ఈ మహాసభ హైదరాబాదునందు జరుగనున్నది. "రహబరు దక్కన్" పత్రిక ప్రజలీవిషయమున శ్రద్ధవహించి ప్రభుత్వమునకు తోడ్పడవలసిన యవసరము కలదని హెచ్చరించినది. యదార్థముకూడ అట్టిదే. ప్రజలలో నుత్సాహము ప్రబలిన గాని ఈ యుద్యమము వృద్ధిగాంచ జాలదు. ప్రభుత్వమువారు చేయునదంతయు చేయుచున్నారు. ఇప్పటికే ౭౦ లక్షల ద్రవ్యము ప్రతి వత్సరము విద్యావిషయములందు వ్యయముచేయుచున్న ప్రభుత్వము వారు దేశము నంతను తమంతటతామే విద్యావంతముగా జేయుట అసంభవము. కనుక నూటికి (౩) మంది విద్యావంతులు గల మన దేశము నూటికి (౧౦౦) గురు విద్యావంతులుగల దానిని గా జేయుటకు మార్గమేమనిన ప్రజలు భారము వహించి ప్రభుత్వమునకు తోడ్పడుటే.

ఇది ఎట్లు పొసగగలదు? జనుల యుందిది మన కార్యమే యనియు, ఈసభలో తీర్మానములు చేయువారు ప్రజలేయనియు, ఆధిపత్యమున ప్రజలకే జోక్యము కలదనియు ప్రతివానికి తెలియ వలయును. అధ్యక్షుడొక గొప్ప అధికారియై యుండి, కార్యదర్శి మరియొకగొప్ప అధికారియై యుండి తీర్మానములు ఉపపాదించు వారిలో దాదాపుగా నందరు అధికారులుగానే ఉండుచు వచ్చినచో, విజ్ఞానముగాని ధైర్యముగాని విశేషముగా లేని మన దేశీయులు దీనిని ప్రభుత్వ సంస్థగా దలంతురు. అట్లుతలచి తమ అభిప్రాయమును ప్రకటించుటకు జంకెదరు. కనుక ఈ సభ జయప్రదముగా జరిగి ప్రజలందుత్సాహము కలుగ వలయు నన్నచో, దీనిలో నధికారుల యాజమాన్యము క్రమముగా తగ్గి అధికారేతరుల సంబంధము హెచ్చ వలయును. ఒక్కసారిగా ఎక్కువ మార్పు పకార్యమునను వీలులేదు కనుక ప్రస్తుతము రాబోవు కాన్ఫరెన్సునకు అధ్యక్షుని అధికారేతరుని ఎన్నుకొనినచో జనులకు కొంత ధైర్యోత్సాహములు కలుగ గలవు. కనుక అధికారేతరులకు హైదరాబాదులోని విద్యాధికులలో నెవరినైనను ఈ సంవత్సరము అధ్యక్షునిగా నెన్నుకొనుట ఉచితము. కార్యదర్శి గారగు మౌల్వీ సయ్యద్ ఖుర్షీదలీ సా॥ ఈ యంశమును గమనింప వలయును. మహాసభయం దింత మాత్రపు మార్పునైనను అంగీకరంపనిచో ఈ మహాసభయు ప్రజలం దుత్సాహము కలిగింప జాలదు. గడచిన (౧౮) వత్సరములలో (౭) మహాసభలు జరిగినను ఉత్సాహము కలుగక పోవుటకు కారణము దీని యాజమాన్య మంతయు సర్కారు అధికారుల దేయను భావమే. ఇట్టి భావము తొలగింప వలెను.

అలంపూరు

గద్వాల సంస్థానములో రెండు గ్రామములం౯. అది హిందువులు అనేకులు క్రైస్తవులైరని వ్రాసియుంటిని ఈ గ్రామములకు సమీపముగాను, అలంపూరు తాలూకాలో చేరినదియైన జల్లాపురము అను గ్రామములో పోయిన వారము సుమారు ౨౦ మంది అది హిందువులు హిటమునిగి క్రైస్తవ మత స్వీకారము చేసిరి. వెంటనె వారికొక పాఠశాల కూడ యేర్పాటైనది. ఈగాలి చదువుగా వీఁదొచిగినదని యిదివరకు వ్రాసి యుంటిని. మరల హిందువు లను హెచ్చరించు చున్నాను. ఉదాసీనత మన గుణమై యున్నది. అది హిందువుల నుద్ధరించుట అత్యవసరము, మరియు శ్రీయుత భాగ్యరెడ్డిగారివంటి వారి ప్రచార మవసరమై యున్నది. ప్రచారమునకు ధన సహాయము కావలసి యున్నది. హిందూ సంఘాభిమానులు లీవిషయమై సహాయము చేయుదురు గాక.

గ్రామసమాచారములు

నల్లగొండ

(స్వకీయ విలేఖరి)

ఆంధ్ర సరస్వతీ నిలయము

వార్షికోత్సవపు సమస్య ఇంకను పరిష్కారము కాలేదు. మ॥ రా॥ శ్రీ రాంచంద్ర నాయకు (బారిస్టరెట్లా) పింగిలి వేంకట రామరెడ్డి గార్లలో నొకరిని అధ్యక్షులుగ నెన్నుకొన కార్య నిర్వాహక వర్గమువారు తలంచు చుండిరి కాని, ఇంతలో ఒక హితాభిలాషి కార్య నిర్వాహకుల యీ తలంపును విమర్శించుచు, స్థానిక మండలాధికారియగు మౌల్వీ కాజీ మహమ్మదు ఒబేదుల్లా గారిని అధ్యక్షులుగ నేల యెన్నుకొన గూడదని హెచ్చరించుటచే, వారి వద్దకె వెళ్లి విచారించిరి కాజీ ఒబేదుల్లాగారు తమ అంగీకారమును స్పష్టముగ తెలుపనట్లున్నది. కాలాను గుణ్యముగ పనిచేయ వలయుననియు, తొందర పడరాదనియు, నెల పదవ దినములకింక నెంకొక గొప్ప వారు హైదరాబాదకు రానున్నారనియు, వారినిగూడ తోడ్కొని రాగలననియు, ఏవియో కొన్ని సంగతులు చెప్పి పంపిరట. కార్య నిర్వాహకులెంత ఆతురత జూపుచున్నారో, వార్షికోత్సవము అంతేదూరము జరుగుచున్నది.

కళాభివర్ధనీ పాఠశాల

నల్లగొండ

ఆంధ్ర సరస్వతీ నిలయ గ్రంథాలయము మొదటినుండియు అద్దె ఇంటియందే యున్నది రానురాను ఇంటియద్దె ఇచ్చుకొన జాలకున్నది. ఒకవంక చందాలు బాకీలుపడి యున్నవి. మరొకవంక గృహాధిపతి ఇల్లు ఖాళీ చేయుమని తగాదా చేయుచున్నారు. ఈబాధను తొలగించు కొనుటకై, కళాభివర్ధని పాఠశాలావరణములో, గ్రంథాలయమును ప్రవేశపెట్ట కార్య నిర్వాహకులు తీర్మానించుకొని, తత్పాఠశాల కార్యదర్శిగారికి వ్రాసిరి. కాని, వారు మౌనభావమును వహించి యుండుట కొంచెము కళాభివర్ధని పాఠశాలయందు ఇతర సంస్థలకు తావు లేదని మాత్రము వారభిప్రాయ పడుచున్నట్లు వినికరి. ఇందెంత సత్యమున్నదో దేవునకే తెలియక. ఒకవేళ వారట్లే యభిప్రాయ పడుచున్న యెడల, ఆంధ్ర సరస్వతీ నిలయముగూడ కళాభి వర్ధని పాఠశాలవంటి యొక ప్రజా సంస్థయని వారు గ్రహించుకొని యుండరు గాక! దీనికి వారేమి సమాధానము చెప్పెదరో చూడవలసి యున్నది.

నవాబు అమీన్ జంగు బహాద్దరు గారి యోగక్షేమము

౧౬-౯-౨౯ తేది సోమవారము రాత్రి నవాబు అమీన్‌జంగు బహాద్దరుగారికి ఇప్పటికి వివ్వని యున్నది. ఇదిక రెండు మూడు దినములు [illegible] యుండెడి, కొన్ని [illegible] మాట్లాడుచు మున్నారు.

REG No N 45   REG No M 2185

గోలకొండ పత్రిక.

తాళ్ళబజారు హైదరాబాదు, దక్కన్

సంవత్సరమునకు చందా రు. ౭-౦-౦

అర్ధసంవత్సరము „ „ ౩-౧౨-౦

విడి పత్రిక ౦-౧-౬

STAMP.

Printed and Published by S. Pratapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.